ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.07.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మాదక ద్రవ్యాలపై పోరాటం దిశగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మానస్ ప్రత్యేక కేంద్రం పెద్ద ముందడుగని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. అభివృద్ధి చెందిన దేశం లక్ష్యాన్ని సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంపై సమిష్టి దృష్టి పెట్టాలని ప్రధాన మంత్రి పిలుపునిచ్చారు.
3. ఢిల్లీలోని సివిల్స్ కోచింగ్ సెంటర్ లో బేస్ మెంట్ లోకి వరద నీరు చేరి ముగ్గురు సివిల్ సర్వీసెస్ అభ్యర్థులు మృతి చెందారు.
4. పారిస్ ఒలింపిక్స్‌లో 10 మీటర్ల ఎయిర్‌పిస్ట ల్ ఈవెంట్‌లో - భారత్‌కు చెందిన మను భాకర్ - కాంస్య పతకాన్ని గెలిచింది.

## మన్ కీ బాత్

సమాజానికి ఆందోళన కలిగిస్తున్న మాదక ద్రవ్యాల సవాల్ ను ఎదుర్కోవడానికి ప్రభుత్వం మానస్ పేరుతో ప్రత్యేక కేంద్రాన్ని ప్రారంభించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు . ఈరోజు ఆకాశవాణి మన్ కీ బాత్ లో మాట్లాడుతూ, డ్రగ్స్పై పోరాటంలో ఇదొక పెద్ద ముందడుగు అని , 'మానస్ హెల్ప్ లైన్, పోర్టల్ కొద్ది రోజుల కిందటే ప్రారంభమయ్యా యని , '1933' టోల్ ఫ్రీ నంబర్ కూడా అందుబాటులో ఉందని ప్రధానమంత్రి చెప్పారు . అవసరమైన సలహాలను, సహాయ పునరావాసాలకు సంబంధించిన సమాచారాన్ని ఈ నెంబర్ కు కాల్ చేసి పొందవచ్చని, తెలిపారు.

దేశంలో అటవీ ప్రాంతం విస్తీర్ణాన్ని పెంచడానికి చేపట్టిన ఏక్ పేడ్ - మా కే నామ్ ప్రచారంలో. పెద్ద సంఖ్యలో ప్రజలు చేరడం సంతోషంగా ఉందని ప్రధానమంత్రి అన్నారు. అమ్మ పేరు మీద మొక్కలు నాటే ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని , సెల్ఫీ లను సామాజిక మాధ్యమంలో పోస్టు చేయాలని పిలుపుఇచ్చారు. ప్రజా కళను ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు , వర్ధమాన కళాకారులను ఒకే వేదికపైకి తీసుకురావడానికి ప్రాజెక్ట్ "పరీ" ఒక ప్రధాన మాధ్యమంగా మారుతోందని ప్రధానమంత్రి అన్నారు . కళ, సంస్కృతి ప్రేమికులు పబ్లిక్ ఆర్ట్పై మరింత కృషి చేయాలని కోరారు.

అస్సాం లోని అహోం రాజ వంశ మృతదేహాలను , వారి విలువైన వస్తువులను సంప్రదాయబద్ధంగా ఉంచిన చరాయిదేవ్ మొయిదామ్స్ కు యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు లభించడం పట్ల ప్రధానమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు తమ భవిష్యత్ పర్యాటక ప్రణాళికల్లో ఖచ్చితంగా చేర్చు కోవలసిన ప్రదేశమని అన్నారు.

రేపు ప్రపంచ పులుల దినోత్సవం గురించి ప్రస్తావిస్తూ , పులుల సంరక్షణలో ప్రజల చురుకైన భాగస్వామ్యం వల్ల పులుల సంఖ్య పెరిగిందని నరేంద్ర మోదీ అన్నారు. ఆంధ్రప్రదేశ్లోని నల్లమల కొండలపై నివసించే చెంచులు టైగర్ ట్రాకర్లతో వన్యప్రాణుల సంచారం గురించి సమాచారాన్ని సేకరించడం గురించి , ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమాలపై నిఘా పెట్టడం గురించి ఈ సందర్భంగా ప్రధాని ప్రస్తావించారు.

ఆగస్టు 7వ తేదీన 'జాతీయ చేనేత దినోత్సవం' గురించి గుర్తు చేస్తూ , స్థానిక ఉత్పత్తులను సోషల్ మీడియాలో "హ్యాష్ట్యాగ్ మై ప్రోడక్ట్ మై ప్రైడ్ " పేరుతో అప్ లోడ్ చేయాలని సూచించారు . చేనేతతో పాటు నే డు ఖాదీ కి కూడా ఆదరణ పెరిగిందని, స్వాతంత్ర్యం వచ్చిన ఆగస్ట్ నెల విప్లవ మాసం అని, ఖాదీని కొనడానికి ఇది మంచి సమయం అని పేర్కొన్నారు.

ఆగస్టు 15వ తేదీ సమీపిస్తోందని అంటూ, ఇప్పుడు ఆగస్టు 15వ తేదీకి 'హర్ ఘర్ తిరంగా అభియాన్' అనే మరో ఉద్యమం అనుసంధానమైందనీ, గతంలోలాగే ఈ సంవత్సరం కూడా తమ ఆగస్టు 15వ తేదీ ప్రసంగానికి - ప్రజలు వారి సలహాలను మై గవ్ లేదా నమో యాప్లో పంపాలని కోరారు .

పారిస్ లో జరుగుతున్న ఒలింపిక్స్ లో పాల్గొంటున్న భారత క్రీడాకారులకు ప్రధానమంత్రి అభినందనలు తెలిపారు . ప్రజలంతా మన క్రీడాకారులను ప్రోత్సహించాలని పిలుపు ఇచ్చారు.

**పిఎం- బిజెపి:**

బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఈ రోజు ఢిల్లీలో జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమానికి సంబంధించి సమిష్టిగా ప్రయత్నాలు చేస్తే అభివృద్ధి చెందిన దేశం లక్ష్యాన్ని సాధించవచ్చని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సమావేశంలో పిలుపు ఇచ్చినట్లు బిజెపి సుపరిపాలన విభాగం సమన్వయ కర్త వినయ్ సహస్ర బుద్దే చెప్పారు. అభివృద్ధి చెందిన భారత్ భావనలో వారసత్వ సంపద అభివృద్ధితో పాటూ, వారసత్వ సంపదను సృష్టించడం కూడా ప్రత్యేక ప్రాధాన్యత కలిగి ఉందని ప్రధాన మంత్రి అన్నారు. బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజనాథ్ సింగ్, సీనియర్ బిజెపి నాయకులు ఈ

సమావేశానికి హాజరయ్యారు. ముఖ్యమంత్రి పరిషత్ గా పరిగణించిన ఈ సమావేశానికి మొత్తం 13 బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు.

- ఎస్ ఎస్ డి

**REV PM - BJP CM MEET**

బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు , ఉపముఖ్యమంత్రుల సమావేశం న్యూఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో రెండవ రోజు కొనసాగుతోంది. నిన్న ప్రారంభమైన ఈ సమావేశానికి... ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , బిజెపి అధ్యక్షుడు జేపీ నడ్డా, రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ , హోంమంత్రి అమిత్ షా , బిజెపి సీనియర్ నేతలు హాజరవుతున్నారు. పలు అంశాలపై ఈరోజు ప్రధానమంత్రి.... ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులతో చర్చలు జరుపుతారు. నిన్న మొదటి రోజు సమావేశానికి హాజరైన అనంతరం ప్రధానమంత్రి , బీజేపీ ముఖ్యమంత్రులు ఉప ముఖ్యమంత్రిని కలుసుకున్నానని సామాజిక మాధ్యమ వేదికగా తెలియజేశారు. మరింత సుపరిపాలన, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి పార్టీ నిరంతరాయంగా కృషి చేస్తుందని మోదీ అన్నారు. కాగా ఈ సమావేశం లోక్సభ ఎన్నికలు , కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టిన తర్వాత జరుగుతోంది.

- ఎస్ ఎస్ డి

**REV DELHI STUDENTS DEATH**

ఢిల్లీ పాత రాజిందర్ నగర్, సివిల్స్ కోచింగ్ సెంటర్ లోని బేస్మెంట్ లోకి వరద నీరు చేరి, ముగ్గురు సివిల్ సర్వీసెస్ ఆశావహులు మరణించిన ఘటనలో.... ఆ కోచింగ్ సెంటర్ యజమానిని , సమన్వయకర్త ను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న భవనం బేస్మెంట్లో చిక్కుకొని ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, మృతులలో తెలంగాణకు చెందిన విద్యార్థిని తానియా సోనీ, ఉత్తర ప్రదేశ్ కు చెందిన శ్రేయా యాదవ్, కేరళకు చెందిన నవీన్ దెల్విన్ ఉన్నారని సెంట్రల్ ఢిల్లీ DCP ఎం హర్షవర్ధన్ తెలిపారు.

- ఎన్ ఎస్ డి

**DELHI LG - STUDENTS DEATH**

కోచింగ్ సెంటర్ లోని బేస్మెంట్ లో నీరు నిలిచిపోవడంతో ముగ్గురు సివిల్ సర్వీసెస్ విద్యార్థులు, మరో విద్యార్థి విద్యుదాఘాతంతో మృతి చెందడం పట్ల ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ V K సక్సేనా ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని లో జరిగిన సంఘటనలు దురదృష్టకరమని, ఆమోదయోగ్యం కావని, ఈ విషాద సంఘటనకు సంబంధించిన ప్రతి అంశం పై ఎల్లుండి లోగా నివేదిక సమర్పించాలని సామాజిక మాధ్యమ వేదికగా ఆయన డివిజనల్ కమిషనర్ ను కోరారు. గత కొద్దిరోజులుగా విద్యుదాఘాతం కారణంగా, మరో ఏడుగురు పౌరులు మరణించారని చెబుతూ , ఈ సంఘటనలు సంబంధిత విభాగాల నిర్లక్ష్యం , నిర్వహణ, పరిపాలన వైఫల్యాలను సూచిస్తున్నాయని ఆయన అన్నారు.

- ఎన్ ఎస్ డి

**పారిస్ ఒలంపిక్స్ :**

పారిస్ ఒలింపిక్స్‌లో 10 మీటర్ల ఎయిర్‌పిస్ట ల్ ఈవెంట్‌లో - భారత్‌కు చెందిన మను భాకర్ - కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఫైనల్లో బేకర్ 221.7 పాయింట్లతో మూడో స్థానంలో నిలవగా , బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ ప్రారంభ మ్యాచ్‌లో పివి. సింధు - మాల్దీవులకు చెందిన అబ్దుల్ రజాక్‌పై విజయం సాధించింది. టేబుల్ టెన్నిస్ మహిళల సింగిల్స్ లో 64వ రౌండ్‌లో ఆకుల శ్రీజ తన ప్రత్యర్థి క్రిస్టినా కల్బెర్గ్ ను 4-0 పాయింట్లతో ఓడించింది. ఈ విజయంతో శ్రీ జ 32వ రౌండ్‌కు అర్హత సాధించింది. మహిళల 10 మీటర్ల క్వాలిఫయింగ్ రౌండ్‌లో రమితా జిందాల్ 631.5 స్కోరుతో ఐదో స్థానంలో నిలిచి ఫైనల్‌స్‌లోకి ప్రవేశించింది. రోయింగ్ రెపెచేజ్ విభాగంలో - భారత అథ్లెట్ - బల్‌రాజ్ పన్వార్ - రెండో రౌండ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి క్వార్టర్ ఫైనల్‌కు చేరాడు. భారత్ కు ఒలింపిక్స్ లో తొలి పథకాన్ని అందించిన మనూ బాకర్ కు ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

- ఎన్ ఎస్ డి

**JAISHANKAR - BLINKEN**

రేపు జరగనున్న QUAD విదేశాంగ మంత్రుల సమావేశానికి ముందు , భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ S జయశంకర్, అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఈరోజు టోక్యోలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు పలు ప్రాంతీయ , ప్రపంచ సమస్యలపై విస్తృత చర్చలు జరిపారు. భారత్ - అమెరికాల ద్వైపాక్షిక ఎజెండా క్రమంగా పురోగమిస్తోందని , QUAD విదేశాంగ

మంత్రుల సమావేశానికి హాజరయ్యేందుకు తాను ఎదురు చూస్తున్నానని , డాక్టర్ జయశంకర్ సామాజిక మాధ్యమ వేదికగా తెలియజేశారు.

- ఎస్ ఎస్ డి

**క్రికెట్ :**

ఆసియా కప్ మహిళల టి-ట్వంటీ క్రికెట్ సిరీస్ ను శ్రీలంక గెలుచుకుంది. ఈ రోజు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో శ్రీలంక భారత్ పై 8 వికెట్ల తేడాతో విజయం సాధించి. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 160 పరుగులు చేయగా శ్రీలంక కేవలం 2 వికెట్ల నష్టంతో మరో 8 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది.

- ఎస్ ఎస్ డి
-

**BANGLADESH - QUOTA PROTEST**

బంగ్లాదేశ్ లో నిన్న ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా సంస్కరణల కోసం విద్యార్థులు తమ తదుపరి కార్యచరణ కార్యక్రమాన్ని ప్రకటించారు. గత గురువారం ఆసుపత్రి నుండి తమ తోటి ఉద్యమ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో , వివక్ష వ్యతిరేక విద్యార్థి ఉద్యమానికి చెందిన ముగ్గురు సమన్వయకర్తలు , ఒక రహస్య ప్రదేశం నుంచి అధికార పత్రాన్ని విడుదల చేశారు. దీని తర్వాత మరో

ఇద్దరు నాయకులను నిన్న పోలీసులు అదుపులోకి తీసుకున్నారని యునైటెడ్ న్యూస్ అఫ్ బంగ్లాదేశ్ అనే ఒక ప్రైవేటు వార్త సంస్థ నివేదించింది.

కాగా కోటా సంస్కరణకు సంబంధించి ఒక కమిషన్ ను ఏర్పాటు చేయడం ద్వారా పార్లమెంట్లో చట్టాన్ని రూపొందించడం , తప్పుడు కేసులతో అరెస్టు చేసిన వారిని విడుదల చేయడం వంటివి వారి డిమాండ్లలో ఉన్నాయి.

- ఎన్ ఎస్ డి

## J&K OPERATION

జమ్మూ కాశ్మీర్ లోని రియాసీ జిల్లాలో నిన్న ఇద్దరు అనుమానిత ఉగ్రవాదుల కదలికల తర్వాత భద్రతా బలగాలు గాలింపు చర్యలను ప్రారంభించాయి. జమ్మూ కాశ్మీర్ పోలీసులు , CRPF బృందాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ ను చేపడుతున్నారు. ఇదిలా ఉండగా గత రెండు నెలల్లో జమ్మూ డివిజన్ లో ఉగ్రవాదులతో జరిగిన ఎన్కౌంటర్లలో అనేకమంది భద్రత సిబ్బంది , ఉగ్రవాదులు, పౌరులు మరణించారు.

- ఎన్ ఎస్ డి

**MKB**: Prime Minister Narendra Modi said the government has launched a special centre named Manas to tackle the drug challenge that is causing concern to the society. Speaking in Akashvani Mann Ki Baat today, the Prime Minister said that this is a big step forward in the fight against drugs and the 'Manas helpline' and portal were launched a few days ago and a toll-free number '1933' is also available. The Prime Minister called upon all those who have information

regarding drugs to share it with the Anti-Narcotics Control Bureau by calling this number.

**(BYTE)**

The Prime Minister said he was happy that a large number of people had joined the Ek Paed - Ma Ke Naam campaign to increase the forest area in the country. He asked people to participate in this movement of planting saplings in the name of mother and post selfies on social media.

**(BYTE)**

The Prime Minister said that Project Pari – The Public Art of India – is becoming a major medium to popularize public art and bring budding artists on one platform. Art and culture lovers have been urged to do more work on public art.

**(BYTE)**

The Prime Minister expressed happiness that Charaidev Moidams, who had traditionally kept the dead bodies of the Ahom dynasty in Assam and their valuables, has been recognized as a UNESCO World Heritage Site. This is a place that people should definitely include in their future travel plans.

**(BYTE)**

Referring to World Tiger Day tomorrow, the Prime Minister explained the efforts being made in various parts of the country for tiger conservation. The Prime Minister mentioned about the chenchus living on the Nallamala hills of Andhra Pradesh, collecting information about the movement of wildlife with tiger trackers and keeping an eye on the irregularities taking place in those areas.

**(BYTE)**

Reminding about the 'National Handloom Day' on August 7, he suggested that local products should be uploaded on social media under the name 'Hashtag My Product My Pride'. The Prime Minister said that along with handloom, khadi has also gained popularity and august, when independence came, was a good time to buy khadi. (**BYTE)**

He asked people to upload a selfie with the tricolour on 'Har Ghar Tiranga.com', and this year too, people have been asked to send their suggestions on myGov or NaMo app for his August 15 speech. The Prime Minister congratulated the Indian athletes participating in the Ongoing Olympics in Paris and called upon all the people to encourage them. (NSD)

**REV PM-BJP CM MEET**

**A two-day meeting of Chief Ministers and Deputy Chief**

**Ministers of BJP-ruled states underway at the BJP headquarters in New Delhi. Prime Minister Narendra Modi, BJP chief JP Nadda, Defence Minister Rajnath Singh, Home Minister Amit Shah, and other senior BJP leaders are attending the meeting began yesterday.**

**Mr Modi will hold deliberations with chief ministers and deputy chief ministers today over a host of issues. In a social media post after attending the first day of the meeting yesterday, Mr Modi said that he met BJP Chief Ministers and Deputy Chief Ministers. He said that the Party is working tirelessly to further good governance and fulfil the aspirations of the people.**

**The meeting is taking place after the Lok Sabha elections and days after the presentation of the Union Budget. The meeting is aimed to review key schemes in states and delivery of central government welfare initiatives.**

**<><>ANUPAM MISHRA/1123 HRS**

**REV DELHI STUDENT DEATH**

**Delhi Police has detained the owner and coordinator of the coaching centre in Old Rajinder Nagar after flooding in its basement killed three civil services aspirants. Three students lost their lives after being trapped in the basement of the building yesterday.** DCP Central M Harshavardhan said, two female and a male have died in the incident and their bodies have been sent for the legal postmortem examination. He said, work is continuously underway to pump

out the water. A case has been registered and the investigation is underway.

**DELHI LG - STUDENTS DEATH**

Delhi Lt Governor VK Saxena has expressed anguish at the death of three Civil Services aspirants due to water logging in the basement of a coaching centre and that of another student due to water logging related electrocution. In a series of posts on social media, the LG termed the incidents in the national capital as unfortunate and unacceptable. He has asked the Divisional Commissioner to submit a report, covering every aspect of the tragic incident by Tuesday. He said those responsible for the young lives lost will be brought to book. Mr Saxena said seven other citizens have reportedly died due to electrocution in the past few days. He said these incidents point towards criminal neglect and failure of basic maintenance and administration by concerned agencies and departments. The Delhi LG said drainage in the City and related infrastructure have apparently collapsed and alleged that it is indicative of the larger malaise of misgovernance that Delhi has been subjected to during the last decade or so. He also said that the role of coaching institutions and landlords in not ensuring basic safety of students, who pay hefty fees and rents, needs to be looked into.

**OLYMPICS**: Manu Bhaker of India won the bronze medal in the 10m airpister event at the Paris Olympics. In the final, Baker finished third with 221.7 points. Pv Sindhu defeated Maldives' Abdul Razzaq in the opening match of the badminton women's singles. Akula Sreeja defeated her rival Christina Kalberg 4-0 in the round of 64 of the table tennis women's singles

event. With this win, Sreeja qualified for the round of 32. In the women's 10m qualifying round, Ramita Jindal finished fifth with a score of 631.5 and entered into finals. In the rowing repechage category, Indian athlete Balraj Panwar made it to the quarter-finals with a brilliant performance in the second round. (NSD)

**JAISHANKAR BLINKEN**

External Affairs Minister Dr S Jaishankar met US Secretary of State Antony Blinken in Tokyo today ahead of QUAD Foreign Ministers meeting tomorrow. They had a wide ranging discussion on regional and global issues. In a social media post, Dr Jaishankar said India-US bilateral agenda is progressing steadily and he is looking forward to attending the QUAD Foreign Ministers meeting.

**BANGLADESH- QUOTA PROTEST**

In Bangladesh, Protesting students for quota reform in government jobs yesterday has announced their next course of action programme. Rifat Rashed, Abdul Hannan Masud and Mahin Sarker, three coordinators of the anti-discrimination student movement, held the briefing from a secret location in the background of three of their fellow leaders of the movement having been picked up and taken into custody by police from hospital on Thursday. After the briefing it was learned that two more leaders had been picked up on Saturday, reports private news agency United News of Bangladesh (UNB).

Their demands include enactment of a law in the parliament through forming a commission in regards to quota reform, and warned of a street movement tougher than ‘complete shutdown’. Their other demands are return of those who disappeared and release of arrested protesters with withdrawal of false cases; and removal of those, from minister to constable, involved in the violences.

Meanwhile, 14 foreign missions stationed in Dhaka have jointly written to Foreign Minister Hasan Mahmud seeking a sustainable solution to the issue to ensure a lasting peace in the country, reports UNB. The joint letter was sent to the foreign minister on Wednesday which was issued by the missions of the European Union, United States, United Kingdom, France, Germany, Italy, Spain, the Netherlands, Canada, Switzerland, Sweden, Denmark, Norway and Australia.

In an open letter to the United Nations Human Rights High Commissioner Volker Türk, 140 international scholars from across the globe have requested immediate action against continuing violence, intimidation, and repression in Bangladesh. ‘Please find a petition on behalf of more than 140 scholars, writers, and public intellectuals to request immediate action in the continuing violence, intimidation,  and repression in

Bangladesh by the Sheikh Hasina Government against students, teachers, journalists, exercising their right to protest,' said the letter, a copy of which was shared by Indian writer Amitav Ghosh on his social media platform X, on Friday.

Yesterday, Bangladesh Prime Minister Sheikh Hasina made the remarks after paying a visit to a hospital in Dhaka that the nationwide mayhem was a part of a conspiracy to completely cripple the economy to make Bangladesh again a country of beggars, reports Bangladesh Sanghbad Sangstha(BSS). The prime minister said the BNP-Jamaat clique did such incidents in 2013, 2014, 2015 and 2023 and killed a number of people by carrying out widespread violence and arson terrorism, reports BSS.

**J&K OPERATION**

In Jammu and Kashmir, the security forces launched a massive search operation in Reasi district after the movement of two suspected terrorists in the area was reported yesterday. Akashvani Jammu Correspondent reports that the search operation was launched in Badoa village of Pouni Tehsil in district Reasi after the locals have seen two suspects moving in the forest area along the village. J&K Police and CRPF have launched the joint operation in the area. More details are awaited. Worth to mention, in the last two months, scores of security personnel,

terrorists and civilians have been killed during encounters with the terrorists in the Jammu division.